# వార్షిక పరీక్ష ఏప్రిల్ 2011

***Set – II***

తరగతి: 8 విషయం: తెలుగు(ద్వితీయ భాష)

మాధ్యమం : తెలుగు మార్కులు: 100 (మౌఖిక + రాత)

========================================

మౌఖిక పరీక్ష - 20 మార్కులు

**I** వినడం - ఆలోచించి మాట్లాడడం - 10 మార్కులు

అ) కింది గేయపంక్తులు వినండి. భావం సొంత మాటల్లో చెప్పండి - 5మార్కులు

లేదురా ఇటువంటి భూదేవి యెందు
లేరురా మనవంటి పౌరులింకెందు
సూర్యుని వెలుతురుల్ సోకునందాక
ఓడల జెండాలు ఆడునందాక
అందాకగల ఈ అనంత భూతలిని
మన భూమివంటి చల్లని తల్లిలేదు
పాడరా నీ వీర భావ భారతము

ఆ) నీ కిష్టమైన జంతువు ఏది? దాని గురించి సొంత మాటల్లో చెప్పండి -5 మార్కులు

**II** ధారాళంగా చదవడం - అర్థం చేసుకొని సొంత మాటల్లో చెప్పడం - 10 మార్కులు

అ) కింది పంక్తులను చదవండి. భావం సొంత మాటల్లో చెప్పండి - 5 మార్కులు

ఎల్లప్పుడు నా మనసున
ఏదో ఒక దిగులుండును
ఒళ్లు మరిచిపోవునంత
ఉల్లాసం నాకు లేదు.

గుప్పెడైన లేని నీకు
కోకొల్లగ తృప్తి యేమి?
నేనింతటి వాణ్ణి కదా?
ఎలా నాకు సుఖం లేదు?

ఆ కింది వార్తను చదవండి దాని గురించి సొంతమాటల్లో చెప్పండి. - 5 మార్కులు

# తేనెటీగలకు మరణ శాసనం!

## దెబ్బతీస్తున్న ఆధునిక రసాయనాలు

లండన్, జనవరి 31: వందల మైళ్లు తిరిగి, వేల పుష్పాల మకరందాన్ని సేకరించి, మనిషి కోసం మధురమైన తేనెను ఇచ్చే తేనటీగల సంఖ్య పడిపోతుంది. పరపరాగ సంపర్క ప్రక్రియలో అత్యంత కీలకమైన ఈ కీటకం జనాభా గణనీయంగా తగ్గుతోంది. ఈ పాపం క్రిమి సంహారకాలది. వాటిని ఉపయోగిస్తున్న మనుషులదే అని తాజా అధ్యయనంలో తేలింది. అమెరికాలోని వ్యవసాయ శాఖకు చెందిన తేనెటీగల ప్రయోగశాల నిపుణులు ఈ పరిశోధన నిర్వహించారు. "వ్యవసాయంలో ఉపయోగిస్తున్న కొత్తరకం రసాయనాలు తేనెటీగలను దెబ్బతీస్తున్నాయి. రకరకాల రోగాలకు కారణమవుతున్నాయి. దీని ప్రభావం తేనెతుట్టెల మీద కూడా పడుతుంది" అని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన డాక్టర్ జెఫ్రీ పెట్టిస్ తెలిపారు.